

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

26 ఫిబ్రవరి 2026 పేజీలు : 08


నేడు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

## మేయర్ ఎన్నిక

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ 'ప్రత్యేక సమావేశం – మేయర్ ఎన్నిక'ను గురువారం ఉదయం 11 గంటలకు కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశం మందిరంలో నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఇన్చార్జి మేయర్ ఉండగా.. ప్రత్యేక సమావేశం అనంతరం నూతన మేయర్‌ను ఎన్నుకోమన్నారు.



రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల

## సమన్వయ సమావేశం

రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి బ్రహ్మోత్సవాలు 26 నుండి 8 వరకు జరగనున్నాయి. బుధవారం దేవస్థానంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఆర్డీఓ అనూష సమన్వయ సమావేశం నిర్వహించారు.



వివరాలు 8లో



నేడు నెల్లూరుకు

# వైఎస్ జగన్ రాక

పలుచోట్ల బలహీనంగా వైసీపీ

### కనిపించని అగ్రనాయకులు - కార్యకర్తలకు కనిపించని భరోసా

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లాలోని నెల్లూరు నగరం, సర్వేపల్లి, నియోజకవర్గం, గూడూరు నియోజకవర్గంలోని గూడూరు మినహా పలుచోట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉందని పలువురు అంటున్నారు. ఉదయగిరి, ఆత్మకూరు, ప్రాంతాల్లో చాలా చోట్ల వైసీపీ కార్యకర్తలు బలంగా ఉన్న ప్పటికీ నాయకత్వ లోపం ఉంది. ఇందువల్ల వైఎస్ఆర్‌సీపీకి భరోసా ఇచ్చే నాయకుడు కరువయ్యాడనేది పలువురి అభిప్రాయంగా ఉంది. వెంకటగిరి నియోజకవర్గంలోని రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల్లో వైసీపీ బలంగానే ఉంది. కాగా, నెల్లూరు రూరల్ కార్యకర్తలు బలంగా ఉన్నప్పటికీ వారికి పూర్తిస్థాయిలో భరోసా కల్పించే నాయకత్వం లేదని చెప్పొచ్చు. నెల్లూరు నగరం, సర్వేపల్లి నియోజకవర్గాలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిలు కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇస్తున్నారు. కోవూరు నియోజకవర్గంలో కూడా కూటమి ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి దీటుగానే సమాధానం ఇస్తున్నారు. కావలి నియోజకవర్గం వైసీపీ బలహీనంగా మారిందని పలువురు అంటున్నారు. అక్కడ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గతంలో మాదిరిగా జోష్‌గా కనిపించడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మ కూరులో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దూసుకెళ్తుండగా అక్కడ వైసీపీ గట్టిగా నిలబడాల్సిన పరిస్థితి

మిగతా 2





- విజిలెన్స్ విచారణలతో కాలయాపన చేయకుండా పేదలకు ఇళ్లు దక్కేలా తక్షణ చర్యలు చేపట్టాలి
- గత ప్రభుత్వ తప్పిదాల వల్ల పేదల సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయింది
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

పేదల సొంతింటి కల

## నెరవేర్చండి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

గత ప్రభుత్వ తప్పిదాల వల్ల పేదల సొంత ఇంటి కల కలగానే మిగిలి పోయిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశాలలో పేదల పక్కా ఇళ్ల సమస్యపై ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అవినీతిపై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ విషయంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, అవకతవకల వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గ్రామీణ ప్రాంతాలలోని క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. భూసేకరణ పేరుతో కొంత మొత్తం, ల్యాండ్ డెవలప్‌మెంట్ పేరుతో మరికొంత మొత్తాన్ని గత పాలకులు దారి మళ్లించారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకుండా కాంట్రాక్టర్లు బిల్లులు

-మిగతా 2లో

రాపూరు ప్రాంత రైతాంగానికి

## నీళ్లిచ్చి ఆదుకోవాలి



- రాపూరు చెరువు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు పునరుద్ధరించాలి
- ఎమ్మెల్యే కురుగొండ్ల

**రాపూరు, మేజర్‌న్యూస్ :**

రాపూరు చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే పనులు నిలిచిపోవడం వల్ల వేలాది ఎకరాలు సాగునీరు లేక బీడుభూములుగా మారిపోయాయని వెంటనే ఆ పనులను పునఃప్రారంభించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వెంకటగిరి నియోజకవర్గానికి సంబంధించిన

-మిగతా 2లో



### శిథిలమైన కల్వర్టులు, ఇరుకు వంతెనలను

# పునరుద్ధరించండి

- గత ప్రభుత్వం ఇసుక, గ్రావెల్ దోపిడీపై చూపిన శ్రద్ధ రోడ్ల అభివృద్ధిపై చూపలేదు
- దశాబ్దాల నాటి దామరమడుగు, పాటూరు కల్వర్టు శిథిలావస్థకు చేరి కూలిపోయేదశలో ఉంది
- బుచ్చి నుంచి జొన్నవాడకు వెళ్లే దారిలో రహదారి బాగున్నా ఇరుకు కల్వర్టుల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అధ్వానంగా మారిన రహదారులు, కల్వర్టులను యుద్ధ ప్రాతిపదికన పునర్ నిర్మించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కల్వర్టులు, శిథిలావస్థకు చేరిన వంతెనల దుస్థితిపై శాసనసభలో ఆమె మాట్లాడుతూ.. గత పాలకులు రోడ్ల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాలపై ఉన్న శ్రద్ధ రోడ్లపై గుంటలు పూడ్చడంపై చూపలేదన్నారు. గుంతలు పడ్డ రోడ్లప కనీసం ఒక ట్రక్కు మట్టి వేసి పూడ్చిన దాఖలాలు లేవని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధ్వజమెత్తారు. 2021 వరదల సమయంలో కొట్టుకుపోయిన కలయకాగోలు, పెనుబల్లి కల్వర్టును ఇప్పటికీ నిర్మించకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. దశాబ్దాల నాటి అత్యంత పురాతనమైన దామరమడుగు, పాటూరు కల్వర్టు ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో ప్రజలు ప్రయాణిస్తున్నారని తక్షణమే పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుచ్చి నుంచి ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన జొన్నవాడకు వెళ్లే దారిలో రహదారి బాగున్నా.. మధ్యలో ఉన్న రెండు ఇరుకు కల్వర్టుల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని తక్షణమే విస్తరించాలని కోరారు. కోవూరు స్టౌ బీడీ కాలనీ వద్ద సదరన్ ఛానల్‌పై ఉన్న బ్రిటిష్ కాలం నాటి పాత కల్వర్టును పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా విస్తరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి శాసనసభలో ప్రస్తావిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల పనులు వేగవంతంగా సాగుతున్నాయని, అదే స్ఫూర్తితో కోవూరు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఈ కీలక పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మార్కెట్ రుసుం 1శాతానికి తగ్గించేలా చూడండి

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వినతి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరిపై విధిస్తున్న మార్కెట్ రుసుమును 1శాతం నుంచి 2 శాతానికి పెంచిందని, దాన్ని 1 శాతానికి తగ్గించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వీపీఆర్‌ని నగరంలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. వివిధ రాష్ట్రాలు, దేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని, గతంలో మార్కెటింగ్ విభాగం మార్కెట్ ఫీజులో 1శాతం వసూలు చేసిందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జీవో నెం.27 కింద మార్కెట్ యార్డులకు కనెక్టివిటీని మెరుగుపరచడానికి, ఏఎంసీ నోటిఫైడ్ ప్రాంతంలో ఇతర మౌలిక సదుపాయాలను అందించే ఉద్దేశంతో వరిపై మార్కెట్ ఫీజును 1శాతం నుంచి 2 శాతానికి పెంచిందన్నారు. ప్రస్తుతం పొరుగు రాష్ట్రాలు 1శాతం వసూలు చేస్తున్నాయని, ఇక్కడ 2 శాతం వసూలు చేస్తుండటంతో ఇతర రాష్ట్రాల మిల్లర్లతో పోటీ పడలేకపోతున్నామన్నారు. దాంతో మిల్లర్లు ఇతర రాష్ట్రాల నుంచి వరిని కొనుగోలు చేస్తున్నార న్నారు. వీటన్నింటి దృష్ట్యా రుసుమును 2శాతం నుంచి 1 శాతానికి తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాని వారు విజ్ఞప్తి చేశారు. ఎంపీని కలిసినవారిలో అసోసియేషన్ కోశాధి కారి రంగయ్య నాయుడు, శింగంశెట్టి కోటేశ్వర రావు, మల్లికార్జున, సురేంద్ర, కొమ్మి మల్లికార్జున, మునగా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు నెల్లూరుకు జగన్ రాక

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి కొంత పార్టీ కోసం శ్రమించాల్సిన అవసరం ఉంది. ఉదయగిరిలో కూటమి ప్రభుత్వంలో కొంత లుకలుకలు ఉన్నప్పటికీ ఆ అవకాశాన్ని మేకపాటి రాజగోపాల్ రెడ్డి సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది. నెల్లూరు రూరల్‌లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అభివృద్ధి పేరుతో నిత్యం ప్రజలతో సంబంధాలు పెంచుకుంటూ దూసుకెళు న్నారు. అయితే ఇక్కడ మాత్రం నెల్లూరు రూరల్‌లో వైసీపీ జెండాను ఆశించిన విధంగా ఆనం విజయ్ కుమార్ రెడ్డి చూపించలేకపోతున్నారని పలువురు అంటున్నారు. జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ.. జడ్పీ చైర్‌పర్సన్‌గా అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. వైయస్సార్సీపి కొన్నిచోట్ల బలంగా ఉన్నప్పటికీ అక్కడ నాయకులు కనీసం కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించలేని పరిస్థితిలో ఉన్నారు. కొన్ని కార్యక్రమాల్లో మాత్రం తళుక్కుమంటూ వస్తూ మెరుస్తూ వెళ్ళిపోతున్నారు. దీంతో చాలా మంది కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల పార్టీ కార్యాలయాలు ఉన్నప్పటికీ ఆ కార్యాలయాలకు నాయకులు వచ్చి, కార్యకర్తల సమస్యలు తెలుసుకొని, వారికి మేము ఉన్నామనే భరోసా కల్పించాలని పలువురు కోరుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా ఉండి వారికి అనునిత్యం అందుబాటులో ఉండవలసిన నాయకులు ఏదో కొన్ని కార్యక్రమాలు జరిగినప్పుడు మాత్రమే కనిపిస్తూ మిగతా సమయంలో వారికి అందుబాటులో లేకపోవడం విశేషం. నగర పాలక సంస్థ పరిధిలో 54 డివిజన్లు ఉన్నాయి. గతంలో ఉన్న కార్పొరేటర్లు చాలా మంది వైఎస్ఆర్సిపిని వీడి టిడిపిలోకి వెళ్లడం జరిగింది. నెల్లూరు నగరంలో కొన్ని డివిజన్లలో జోష్ కనిపించగా, రూరల్ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అజోష్ కనిపించకపోవడం విశేషం. కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి తొమ్మిది నెలలలో పాలకవర్గం పదవీ కాలం ముగియనుంది. అయితే గతంలో ఉన్నవారు ప్రస్తుతం టిడిపిలోకి వెళ్లిపోగా, వారి స్థానంలో బలమైన అభ్యర్థులను ఇప్పటికీ వైసీపీ కొన్నిచోట్ల ఏర్పాటు చేసుకోకపోవడం విశేషం. వైఎస్ఆర్సిపి బలంగా ఉన్నప్పటికీ వారికి ఆర్థిక భరోసా కల్పించే నాయకత్వం కొన్నిచోట్ల లేదని తెలుస్తోంది. అదేవిధంగా నెల్లూరు పార్లమెంటుకు వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఇప్పటి వరకు ప్రజలకు అందుబాటులో లేకపోవడం విశేషం. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగే వివాహ మహోత్సవానికి హాజరవుతున్నారు. ఆయన రాక సందర్భంగా తగు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం మీద వైసీపీ అధినేత జగన్ రాకతోనైనా వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నింపుతారేమో చూడాల్సి ఉంది.

# పేదల సొంతింటి కల నెరవేర్చండి

(మొదటి పేజీ తరువాయి)

ద్రా చేసుకున్నారని నియోజకవర్గ పరిధిలో వేలాదిగా పునాది దశలోనే ఆగిపోయిన అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల గురించి ఆమె సభలో ప్రస్తావించారు. అయా నియోజకవర్గ పరిటాల పర్యటనలకు వెళ్ళినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు తమకు ఇల్లు కావాలని కోరుతున్నారని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నప్పటికీ ఈ గృహనిర్మాణ సమస్య మాత్రం వారిని వేధిస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఎన్నిసార్లు చర్చించుకున్నా.. పేదల ఇళ్ల సమస్య మాత్రం కొలిక్కి రావడం లేదని, విజిలెన్స్ విచారణలతో కాలయాపన చేయకుండా పేదలకు ఇళ్లు దక్కేలా తక్షణ చర్యలు చేపట్టాలి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల పక్షాన నిలబడి యుద్ధ ప్రాతిపదికన పక్కా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా ఒక స్పష్టమైన పరిష్కారం కనుగొనాలని ఆమె గృహ నిర్మాణ శాఖ మంత్రికి సూచించారు. బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు.

### రాపూరు ప్రాంత రైతాంగానికి

# నీళ్లిచ్చి ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కీలక సాగు, తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అసెంబ్లీలో గట్టిగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ 2007లో చేపట్టిన సోమశిల--స్వర్ణముఖి కాలువ పనులు అటవీ అనుమతుల జాప్యం కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయాయని తెలిపారు. దీంతో సుమారు 35 వేల ఎకరాలు సాగునీటి ఎద్దడిని ఆ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాపూరు చెరువును రిజర్వాయర్‌గా మార్చి ఆ భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదన తీసుకొచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అదే సమయంలో కండలేరు జలాశయం నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా చెన్నై తాగునీటి అవసరాలకు నీరు పంపుతూ, డక్కిలి మండలంలోని వెలికల్లు, మార్లగుంట, డక్కిలి, మోపూరు, లింగసముద్రం, చెన్నసముద్రం ప్రాంతాల్లో స్లూయిస్లు ఏర్పాటు చేసి చెరువులకు నీరు మళ్లించే ప్రతి పాదనను 2014లో ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వివరించారు. అయితే ఆ ప్రతిపాదన నేటికీ కార్యరూపం దాల్చలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆ ప్రణాళికకు ఆమోదం తెలిపితే ఈ ప్రాంతంలోని సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సభలో ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా బాలాయపల్లి మండలంలోని మల్లెమాల, సంగవరం, గొట్లగుంట గ్రామాలకు కూడా సత్యసాయి గంగ నీరు అందడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఊట్లపల్లి వద్ద సత్యసాయి గంగ కాలువకు లిఫ్ట్ ఏర్పాటు చేసి చెరువులకు నీరు మళ్లించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కురుగొండ్ల డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాలకు

# ఎంపీ వీపీఆర్‌కు ఆహ్వానం

**2.10 కోట్లతో స్వామి పుష్కరిణిని పునరుద్ధరించిన విపిఆర్ దంపతులు**

**మార్చి 7న కోనేరులో స్వామివారి చక్రస్నానం**



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** కొండ బిట్రగుంటలో వెలిసిన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసిందిగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆలయ ఈవో రాధాకృష్ణ ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం నెల్లూరు నగరంలోని వీపీఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డిని కలిసినవారు.. బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 26 నుంచి వచ్చే నెల 8 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న వారు తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల దాతృత్వంతో రూ.2.10 కోట్లతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి పుష్కరిణిని పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా నూతన కోనేరులో వచ్చే నెల 7న స్వామివారి చక్రస్నానం నిర్వహించేందుకు ఆలయ అధికారులు, అర్చకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సామ్రాజ్యవాధాన్ని ఎదుర్కోవడమే మన ముందున్న కర్తవ్యం : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సౌత్ మోపూరు గ్రామంలో నిర్వహించారు. ఈ రెడ్‌బుక్ కార్యక్రమాన్ని వివరించిన ఎల్‌జిని నాయకులు ఆర్.నగేష్ మాట్లాడుతూ.. ప్రపంచంలో నేడు పెట్టుబడిదారీ విధానం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని దీనితో సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని నిలుపుకు నేందుకు కోసం ప్రధానంగా అమెరికన్ సామ్రాజ్యవాదం మూడో ప్రపంచ దేశాలపై విపరీతంగా పన్నులు విధించడం మనం చూస్తున్నామని తమ దేశంలోని కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభాల కోసం వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోని కిడ్నాప్ చేసి బంధించి వున్నారని, మన దేశంతో సహా ఇతర దేశాలపై విపరీతంగా పన్ను లను విధిస్తున్నారని దీనిని ఎదుర్కొనేందుకోసం కార్మిక కర్షకులు ఐక్యమై సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కోవడమే మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. అనంతరం ఈనెల 27వ తేదీ ధాన్యానికి మద్దతు ధరల కోసం జరుగుతున్న ప్రదర్శన, 28వ తేదీ కామ్రేడ్ జానా వెంకయ్య సంతాప సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ మాదాల వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, నాయకులు ఎంవి రమణ, జానా లక్ష్మీ ప్రసాద్, పాదర్తి మస్తా నయ్య, గుంటి నాగరాజు, శ్రీపతి వెంకయ్య గద్దం వెంకటేశ్వర్లు, గుడి రవీంద్ర జడ వెంకటేశ్వర్లు, పేరత్తూరు నాగరాజు, గంగాల వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూరం కుటుంబాన్ని పరామర్శించిన మేకపాటి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని పాతూరు నివాసి సూరం హజరత్ రెడ్డి 16వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి హజరత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆయన సతీమణి ధనలక్ష్మమ్మ కుమారులు హరి ప్రసాద్ రెడ్డి హరికృష్ణ రెడ్డిలకు మనోధైర్యాన్ని కలిగించి ధైర్యంగా ఉండాలని భగవంతుడు మీకు ఎప్పుడూ అండగా ఉంటాడని తెలిపారు. మీ కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి మండల వైసీపీ కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి అంకెన పల్లి నరసింహారెడ్డి సూరం వినోద్‌రెడ్డి సూరం వెంకటేశ్వర్ రెడ్డి జేసిఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి కలిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి వింజమూరు మాజీ మండల కన్వీనర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గణపం రమేష్ రెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి బయపరెడ్డి విజయ కృష్ణారెడ్డి దేగ వంశీ చీమల హజరత్ రెడ్డి లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# చేపలు, రొయ్యలు ఆరోగ్యంపై ఆక్వా రైతులతో సమావేశం

**మత్స్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ టి.నీరజ**




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** చేపలు, రొయ్యలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆక్వా రైతులతో ఈనెల 27వ తేదీన బ్రహ్మదేవి కేంద్రంగా జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు నందు సమావేశం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ టి.నీరజ అన్నారు. బుధవారం జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు కార్యక్రమాన్ని కళాశాల వర్గాలు బ్రహ్మదేవి కేంద్రంగా నిర్వహించినాయి. బిఎఫ్‌ఎస్‌సి చివరి సంవత్సరం విద్యను పూర్తి చేసుకొని వెళుతున్న విద్యార్థిని విద్యార్థులు సమాజంపై అవగాహన కలిగి సామాజిక సేవ చేసే ప్రక్రియపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కే.దన్‌పాల్ అధ్యక్షత వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే త్రివేణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు దీప్తి, సందీప్, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకులు కె.రమేష్ కుమార్ శర్మ మాట్లాడారు. మత్స్య కళాశాల ప్రొఫెసర్లు ఆక్వా రంగానికి సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా కళాశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆక్వా రైతులకు అందుబాటులో ఉండి ఆక్వారంగ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి శ్రీనివాసులు, బొబ్బేపల్లి అంకయ్య, గోపాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారాంపురంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి 2026-27 విద్యాసంవత్సరంకు గాను ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సమీరా రెడ్డి తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125, లను, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఫిబ్రవరి 25 నుండి మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్నవారికి ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రవేశ పరీక్షలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ సమీరా రెడ్డి కోరారు.

# నిజం తెలుసుకోని మాట్లాడండి

- అంతా మెనూ ప్రకారమే పిల్లలకి సప్లై చేశాం
- అధికారులు సూచనల ప్రకారమే కాంట్రాక్టర్ సప్లై చేస్తారు
- ఇది ఒక ప్రక్రియ మీకు తెలియదా
- మున్సిపల్ కాంట్రాక్టర్ షేక్.సిరాజ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలకు చెందిన పిల్లలకు మెను ప్రకారమే స్నాక్స్ సప్లై చేశామని మున్సిపల్ కాంట్రాక్టర్ ఎస్.కె సిరాజ్ పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ చేస్తున్న ఆరోపణలు అసత్యమని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూప్ కుమార్ చేసిన విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. ఇంకా ఎంతకాలం చిల్లర రాజకీయాలు చేస్తావు ఉంటూ రూప్ కుమార్‌పై మండిపడ్డాడు. నిజం తెలుసుకోని మాట్లాడాలన్నారు. ప్రెస్‌మీట్‌లో కేవలం బోండాలు, బజ్జీలు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. అవసరం అయితే పాఠశాల హెడ్-మాస్టర్ దగ్గరకు వెళ్లి నిజాలు తెలుసుకోవాలని సూచించారు. అధికారులు వర్క్ ఆర్డర్ ఇస్తేనే దాని ప్రకారం కాంట్రాక్టర్ వర్క్ చేస్తారు ఇది ఒక ప్రక్రియ.. పేద విద్యార్థులకు నిజాయితీగా మెనూలో ఉన్నవన్నీ, లేనివి కూడా పేద పిల్లల కోసం సప్లై చేసామన్నారు. అంతేగాని ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని హితవు చెప్పారు.ం

## ఇలా అయితే పొలాలు సాగు చేసుకునేది ఎలా ?



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఓ రైతు తన పొలంలో లోతుగా మట్టి ఎత్తడంతో తమ పొలానికి చెరువునించి వచ్చే కాలువ నీళ్లు సరిగా పారడం లేదని, ఒకవేళ పొలానికి నీళ్లు వేసినా కూడా గుంటలోకి వెళు తున్నాయని టంకం వారి పాలెం గ్రామానికి చెందిన రైతు మందపల్లి మాల్యాద్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మందపల్లి మాల్యాద్రి పొలం పక్కన ఉన్న ఓ రైతు పొలంలో దాదాపు 15 అడుగులకు పైగా మట్టిని ఎత్తడంతో పెద్ద చెరువులా తయారైంది. మాల్యాద్రికి చెందిన పొలం గట్లు విరబడిపోవడంతో, గట్లు లేక వరి పొలం సాగు కష్టతరంగా మారింది. ఇటీవల ఓ గిరిజన బాలుడు గుంతలో జారి పడడంతో గమనించిన వారు అతి కష్టం మీద బయటకు తీసారని, ప్రాణాపాయం తప్పిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేటి నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండలంలో నేటి నుండి జనసేన పార్టీ ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, సభ్యత్వం లేదా రెన్యువల్ కొరకు 9989446382 నెంబర్‌ను సంప్రదించ వచ్చని జనసేన పార్టీ మండల కార్యాలయం నుండి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నెంబర్, సభ్యత్వ రుసుము 400 రూపాయలు తో సభ్యత్వం పొందవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. ఉద్యమి సభ్యత్వం ద్వారా ఐదు లక్షల ప్రమాద బీమాతోపాటు పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం, ఈ కార్యక్రమాల్లో ప్రాధాన్యత తదితర ప్రయోజనాలు ఉంటాయని, అదేవిధంగా పార్టీ కమిటీలో బాధ్యతలు అప్పగించేందుకు ఉద్యమి సభ్యత్వం తప్పనిసరి అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 28న న్యాయవాది గుమస్తాల నూతన భవన ప్రారంభం

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర న్యాయవాదుల గుమస్తాల సంఘం నూతన భవన ప్రారంభం ఈనెల 28 శని వారం నాడు జరగనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణానికి సీనియర్ న్యాయవాది పెనుబాక జ్ఞాన ప్రసునాంబ నిధులు సమకూర్చారు. వ్యవస్థాపక అధ్యక్షులు కే.శే.గుండ్లపల్లి సత్య నారాయణ పేరిట ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి జెట్టా నాగేశ్వర రావు పేర్కొన్నారు. న్యాయమూర్తులను న్యాయ వాదులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు నాగేశ్వర రావు పేర్కొన్నారు.

# ఆర్టీసీ డిపో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయు ర్యాలీ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఏపీఎస్‌ఆర్టీసీ నెల్లూరు టు డిపో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మద్రాసు బస్టాండ్ నుండి ఆర్టీసీ 2 డిపో వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీ ప్రసాద్ మాట్లాడుతూ.. నెల్లూరు టు డిపో నెల్లూరు రూరల్, ఇందుకూరుపేట, ముత్తుకూరు, అల్లూరు, కోవూరు, కొడవలూరు, విడవలూరు, తాటిపల్లి గూడూరు మండలం ప్రజల ప్రయాణ అవసరాలను గత కొన్ని సంవత్సరాలుగా నెరవేరుస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వం విద్యుత్ బస్సుల సాకుతో మూసివేయాలనుకుంటున్నది. అందుకోసం పూనేకి చెందిన పినాకిల్ ఎలక్ట్రిక్ సొల్యూషన్ అనే ప్రైవేట్ కంపెనీకి టు డిపోకు సంబంధించిన వేల కోట్ల రూపాయలు విలువైన ఆస్తిని కట్టబెడుతూ.. ఇటీవల ప్రభుత్వం ఆ కంపెనీతో ఒప్పందం చేసుకోవడం దుర్మార్గం. పర్యావరణానికి ముప్పుగా ఉన్న కాలుష్యాన్ని నివారించాలని చిత్తశుద్ధి ప్రభుత్వానికి నిజంగా ఉంటే టన్నుల కొద్ది కర్బనఉద్ధారాలను విడుదల చేస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి. రిజిస్టర్ అయిన వాహనాల ద్వారా విడుదలయ్యే కాలుష్యంతో పోల్చుకుంటే అన్ని రాష్ట్రాల




ఆర్టీసీ బస్సులు విడుదల చేసే కాలుష్యం జీరో పాయింట్ వన్ శాతం మాత్రమే. కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయాలన్న దురాలోచనతోనే ప్రభుత్వం ఆర్టీసీ డిపోలను మూసివేస్తుంది. లేకుంటే విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీలకి ఇచ్చి ఉండేది. కేవలం ప్రైవేట్ వారికి అప్పగించేదానికే ఈ రకమైనటువంటి ప్రయత్నాలు చేస్తున్నది. ఇప్పటికైనా ఆ ఒప్పందాన్ని రద్దుచేసి టు డిపోని యధాతధంగా నడపాలని సిఐటి డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు నెల్లూరు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుధాకర్, కే.పెంచల నరసయ్య, సిఐటియు నగర ఉపాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎమ్మారెడ్డి, చంద్రమౌళి, రాజశేఖర్, శంకరయ్య, శివాజీ, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు డి.రమణయ్య, రవీంద్ర, నాగేంద్ర, పి.సూర్యనారాయణ, లవన్ కుమార్, సురేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# రాజవోలులో శనగలు కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం రాజవోలు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో డిఎం పవన్‌కుమార్ శనగలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుండి ప్రభుత్వం నిర్దేశించిన మార్క్ ఫెడ్ ధరకు శనగలు కొనుగోలు చేశారు. అనంతరం డిఎం మాట్లాడుతూ.. శనగ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ శనగ పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తారని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క శనగ రైతు తమ పంటలను ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తమ పంటలను ప్రభుత్వ గిట్టుబాటు ధరకు వ్యవసాయ అధికారుల వద్ద విక్రయించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ పంటలకు రైతులు తేమశాతం సరిగా చూసుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన ప్రతి రైతు బయోమెట్రిక్ చేసుకోవాలని నాణ్యత ప్రమాణాలు లోపించిన ఎడల గూడెం నుండి శనగలు తిరిగి కూడా వస్తాయని అలా తిరిగి రాకుండా నాణ్యత ప్రమాణాలు సరిగా ఉండేటట్టు పంటను చూసుకోవాలని సూచించారు. ఎఫ్‌పిఓ మాట్లాడుతూ.. రైతులకు వసతిగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినప్పుడు రైతులకు సేద తీర్చుకోవడానికి షామియానాలు కుర్చీలు మంచినీరు తదితర ఏర్పాట్లను చేస్తారని మండల వ్యవసాయ శాఖ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ నరసయ్య, విఎఏ ఎస్దాని, గ్రామస్తులు, రైతులు, పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలు వద్దు : తెలుగు యువత

**మనుబోలు, మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత దూషణలుతో మాట్లాటం మంచిది కాదని సర్వేపల్లి టీడీపీ తెలుగు యువత వైసీపీ నాయకులను గట్టిగా హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణిని సర్వేపల్లి టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజాగౌడ్ దూషించాడని వైకాపా నాయకులు మంగళవారం ప్రెస్ మీట్‌లో వ్యక్తిగత దూషణలకు దిగారని ఇది సరికాదని హెచ్చరించారు. తను రాజకీయంగా మాట్లాడే కానీ వ్యక్తిగత దూషణలకు దిగలేదని అన్నారు. రాజాగౌడ్ ఇంటికొచ్చి దాడి చేసే దమ్ము ఎవరికైనా ఉందా అంటూ సూటిగా ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మీరేం చేశారు. మీ చిట్టా అంతా మా దగ్గర ఉందని సవాల్ విసిరా రు. ప్రవగిరిపట్నం కొండలు మింగేసిన నాయ కుడు రాష్ట్రంలో రెండోవాడ అంటూ ఎద్దేవా చేశారు. మీరు అవినీతికి కేరాఫ్ అయితే మా నాయకుడు నిజాయితీకి



మారుపేరని అన్నారు. నోరును భాషను అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వచ్చి 18 నెలలు మాత్రమే అయిందని రాబోయే రోజుల్లో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గం తెలుగు యువత శివుడు రాజా గౌడ్, ఆశం సురేష్ సాని వెంకటరమణయ్య, మోపురు ధనుంజయరెడ్డి రెడ్డి, మణ్ణి రామకృష్ణ గౌడ్, సురేష్, రావుల జితేంద్ర, రావుల భాస్కర్. పుట్టామస్తాన్ గౌడ్, దశయ్య, పి.రవి, రామచంద్రయ్య, కుమార్, ఉప్పల రవి, బండి కట్టు రవీంద్ర, ఆర్.వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐ లవ్ నెల్లూరు బోర్డు
## ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక గాంధీ బొమ్మ ప్రాంతంలో నుడా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 'ఐ లవ్ నెల్లూరు' బోర్డు ఏర్పాటు పనులను అధికారులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. అనంతరం స్థానిక మినీ బైపాస్ నర్సరీల సమీపంలో నూతనంగా భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ పనులను నుడా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నుడా ఇంజనీరింగ్ అధికారులు చంద్రయ్య, సిటీ ప్లానర్ రఘునాధరావు, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రఘురాం, వార్డు సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోతుల బెడదకు పరిష్కారం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపశమనం కలిగింది. రాపూరు పట్టణంలో కోతులు అధికం కావడం గృహాల్లో, దుకాణాలలో వస్తువులు తీసుకెళ్లడం దారిని వెళ్తున్న వారిలో చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా ఇబ్బందులకు గురిచేయడం వంటి సంఘటనలతో ఆందోళనకు గురవుతున్న ప్రజలకు కోతుల పట్టివేత ఊరట ఇచ్చింది. ప్రజల విజ్ఞప్తి మేరకు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్పందించి వెంటనే ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న కోతులను పట్టి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం కోతులు పట్టే నిపుణులు రాపూరు పట్టణంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాపూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వై కొట్టినాయుడు, భూపతి జయరామయ్య, షేక్ ఖాజా దగ్గర ఉండి కోతులు పట్టే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పట్టిన కోతులను అటవీ ప్రాంతంలో వదిలేయడం జరిగింది. ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల బెడదను తొలగించేందుకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణకు రాపూరు పట్టణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మార్చి 3న సంపూర్ణ చంద్రగ్రహణం

**▸ జొన్నవాడ ఆలయ ద్వారాల మూసివేత**



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా, జొన్నవాడ క్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు మార్చి 3వ తేదీ మంగళవారం నాడు, పూర్వఫాల్గుణి నక్షత్రం, సింహరాశిలో కేతుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించనుంది. ఈ గ్రహణం మధ్యాహ్నం 03:20 గంటలకు ప్రారంభమై, 04:34 గంటలకు సంపూర్ణ స్థితికి చేరుకుని, సాయంత్రం 06:47 గంటలకు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో, గ్రహణ నియమాల ప్రకారం మార్చి 3వ తేదీ ఉదయం 10 గంటలకు, మాధ్యాహ్న నివేదనానంతరం ఆలయ ద్వారాలు మూసివేయబడతాయి అని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఆ రోజున స్వామి అమ్మవార్లకు జరిగే అన్ని ఆర్జిత సేవలు, నిత్య అన్నప్రసాద వితరణ రద్దు చేయబడ్డాయి. తిరిగి మరుసటి రోజు, అనగా మార్చి 4వ తేదీ బుధవారం ఉదయం, ఆలయంలో సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు యధావిధిగా దర్శనం కల్పించబడుతుందని ఆలయ చైర్మన్ అశోక్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

# గొట్టి గుండాలలో వీపీఆర్ నేత్ర వైద్య శిబిరం



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని గొట్టి గుండాల గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచిత కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు హాజరై మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు స్థాపించిన వీపీఆర్ ఫౌండేషన్ ప్రజలకు విశేష సేవలు అందిస్తోందని ప్రశంసించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారం ప్రశంసనీయమన్నారు. ఇప్పటికే ఐదు మండలాల్లో శిబిరాలు నిర్వహించి 25,939 మందికి ఓపీ చూసి, 14,818 మందికి కంటి పరీక్షలు చేసి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో శిబిరాలు విజయవంతంగా సాగుతున్నాయని వీపీఆర్ నేత్ర బృందం సభ్యుడు శంకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరి కమిటీ ఉదయగిరి నియోజకవర్గ డైరెక్టర్ తాటికొండ అనూష, కొండాపురం మండల టీడీపీ కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పోలినేని రమేష్, బిజెపి మండల అధ్యక్షులు జడపల్లి మహేష్, టీడీపీ సీనియర్ నేత యారం క్రిష్ణయ్య, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ జాగర్లమూడి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు అల్లికా మధు, సర్పంచ్ బద్దిపూడి మాచర్ల, తెలుగు యువత అధ్యక్షులు దాసరి అశోక్, దామా శివబాబు, మార్కండేయులు, శ్రీదేవి, జయమ్మ, మామిళ్ళపల్లి వెంకట రమణయ్య, దొడ్డేటుపల్లి రామ్మోహన్ రావు ఎక్స్ ఎంపిటిసి, వేమిరెడ్డి తిరుపాల్ రెడ్డి మాజీ సర్పంచ్, గొట్టి గుండాల పాలెం సర్పంచ్ కోవి మల్యాద్రి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెల్ టవర్ తీసివేయాలని విజ్ఞప్తి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జనావాసాల మధ్య ఉన్న సెల్ టవర్ ను తీసివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సెల్ టవర్ వలన స్థానికులకు అనేక రుగ్మతలు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. పక్షులు, కోతులు చనిపోతున్నాయని, సమీపంలోని జనావాసాలకు దుర్వాసన వెదజల్లుతోందని చెబుతున్నారు. ఆరు నెలలకు తీస్తాం, మూడు నెలలకు తీస్తామంటూ మూడు సంవత్సరాలుగా సెల్ టవర్ ను అలాగే ఉంచారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో 2026-27 విద్యాసంవత్సరానికి ప్రవేశానికి మండల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కే. శ్రీదీపు తెలిపారు ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200 ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125లను, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా రుసుము చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.విద్యార్థులు ఫిబ్రవరి 25 నుండి మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.అలాగే దరఖాస్తు చేసుకున్నవారికి ఏప్రిల్ 12,న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రవేశ పరీక్షలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# మల్టీస్కిల్ టెక్నీషియన్ సర్టిఫికేట్ ప్రదానోత్సవం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బీవీ నగర్‌లోని పిపల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం ఇటీవల విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి బుధవారం స్వర్ణా టోల్‌వే జీఎం హరి పాండు రంగ స్వామి, పిపల్ ట్రీ ఫౌండేషన్ ప్రాజెక్ట్ హెడ్ సురేష్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ జస్వంతి హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి కల్పించడమే లక్ష్యంగా స్వర్ణా టోల్‌వే, వర్టిస్ గ్రూప్, పిపల్ ట్రీ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ శిక్షణను నిర్వహిస్తున్నాయి. కాగా, త్వరలో ప్రారంభం కానున్న కొత్త బ్యాచ్ కోసం పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు శిక్షణ అనంతరం జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. ఆసక్తి గల వారు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఎస్సెస్సీ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో నెల్లూరు లోని బీవీ నగర్ కార్యాలయంలో సంప్రదించ వచ్చు లేదా 6304280893, 7483500698 ఫోన్ నంబర్ల ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు.

## చేతి వృత్తిదారులకు రుణాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చేతివృత్తుల దారులు పీఎం విశ్వకర్మ పథకాన్ని ఉపయోగించుకొని రుణాలు పొందాలని ఆత్మకూరు ఎస్‌బిఐ మేనేజర్ మొహమ్మద్ మున్వర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా చేతివృత్తుల వారికి బ్యాంకు రుణాలు అందిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆత్మకూరు పట్టణ ప్రధాన శాఖ మేనేజర్ మహమ్మద్ మున్వర్ తెలిపారు. ఈ పథకంలో ధోబి, బేల్దారి, వడ్రంగి, దర్జీ లాంటి తదితర 18రకాల చేతివృత్తుల వారికి లక్ష నుండి 5లక్షల వరకు నిబంధనకు లోబడి రుణం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వృత్తి, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ ధ్రువీకరణ పత్రాలు మరియు ఇతర పత్రాలతో బ్యాంకును సంప్రదించవచ్చని మున్వర్ తెలిపారు. ఈ అవకాశాన్ని చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### మార్కింగ్ మేరకు ఆక్రమణలు

# తొలగించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ నగర పర్యటనలో భాగంగా బుధవారం స్థానిక గాంధీ బొమ్మ కూడలి సమీపంలోని స్వతంత్ర పార్కును ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. పార్కులో నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. స్థానిక చేపల మార్కెట్ ప్రాంతం ఉమామహేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని రేవులపాటి కాలువ ఆధునీకరణ పనులను కమిషనర్ అధికారులతో పరిశీలించారు. నిర్దేశించిన మార్కింగ్ మేరకు ఆక్రమణలు తొలగించి కాలువ అభివృద్ధి పనులను సమయంలోపు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ టి.అనురాధ, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతు జానీ, అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మెడికల్, ఫార్మా మాఫియాలపై

# పోరాటం ఆపేది లేదు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని రామకోటయ్య భవన్‌లో పఠాన్ జిల్లాని ఖాన్ అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశంలో జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ.. మెడికల్, ఫార్మా మాఫియాల అంతమొందించే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, డ్రగ్ కంట్రోల్ విభాగంలోని అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అలాగే, మార్చి 1 నుండి 15వరకు ఇంటింటికీ పార్టీ ప్రచారం నిర్వహించడమే కాకుండా, అర్హులైన పేదలకు మూడు సెంట్ల నివేశ స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దామ అంకయ్య, యమాల మధు సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్ష, కార్యదర్శులుగా

# జడపల్లి రవణమ్మ, గాలి లక్ష్మికుమారి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులుగా జడపల్లి రమణమ్మని, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా గాలి లక్ష్మీ కుమారిని నియమించినటువంటి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డికి అదేవిధంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శచిలకల ప్రవీణారెడ్డికి భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.



# మండుటెండ.. ఏది బస్ షెల్టర్ల అండ?

- గ్రామీణుల గోడు పట్టించుకునేదెవరు.?
- పట్టణ ప్రాంతాలకే పరిమితమవుతున్న బస్సు షెల్టర్ల ఆధునికరణ
- పలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుపయోగంగా బస్సు షెల్టర్లు
- పలుచోట్ల శిథిలావస్థలో పురాతన ప్రయాణికుల వసతి గృహాలు
- ప్రభుత్వాలు మారినా.. ఆదరణకు నోచుకోని బస్ షెల్టర్లు
- నిలువ నీడలేక అల్లాడుతున్న జనం
- ఓట్ల కోసం తప్ప.. ప్రజల పాట్లు పట్టని రాజకీయ పార్టీలు
- వెల్లువెత్తుతున్న విమర్శలు



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఈ ఏడాది వేసవి సీజన్ ఫిబ్రవరి రెండో వారం నుంచే ఊపందు కోవడంతో ఉష్ణోగ్రత తీవ్రత తారెస్తుంది. ప్రయాణం అంటేనే వడదెబ్బను తలచుకొని హడలెత్తి పోతున్నజనం తప్పని సరి పరిస్థితుల్లో ఇళ్ల నుంచి బయటకు వస్తూ.. బస్సుల కోసం వేచి ఉండేందుకు నిలువనీడ లేక పోతుండడంతో మండుటెండలోనే పడి కాపులు కాయాల్సిన దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే.. అభివృద్ధి సంక్షేమాలతో ప్రజలను ఉద్ధరించేందుకే కంకణం కట్టుకున్నట్లు ఊక దంపుడు ప్రకటనలు చేస్తున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు, ప్రస్తుత వేసవిసీజన్‌లో ప్రజలు మండుతున్న ఎండల తీవ్రతను తట్టుకొని సేదతీరుతూ ఉపశమనం పొందేందుకు కనీస చొరవతో బస్సు షెల్టర్ల నీడ కూడా కల్పించలేక పోతుండటం అత్యంత శోచనీయం.

ప్రభుత్వాలు మారుతున్నా.. కొత్త ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు అధికారంలోకి వస్తున్నా.. జిల్లా కేంద్రంతో పాటు పట్టణ, మున్సిపాలిటీ ప్రాంతాల్లోని ప్రయాణికుల వసతి గృహాల ఆధునికరణ, అభివృద్ధిపై ఎక్కువగా దృష్టి సారిస్తుండటం, గ్రామీణ ప్రాంతాల్లో శిధిలావస్థకు చేరుకున్న పురాతన బస్సు షెల్టర్ల ఆధునీకరణ, పునరుద్ధరణ పై ఏమాత్రం దృష్టిసాదించకపోతుండటంతో ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తప్ప వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో, నిలువ నీడ లేక ప్రజలు పడుతున్న పాట్లు..

ఈ రాజకీయ నాయకులు, పాలకులకు పట్టవా.. అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులకు నీడ కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వాల హయాంలో పలు ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు ఏర్పాటుచేసి ఉన్నప్పటికీ..అవి వాహన రాకపోకలు సాగించే ప్రధాన కూడళ్లకు దూరంగా ఉండటం, లేదంటే ప్రయాణికుల వసతి గృహాలను ఆక్రమించి దుకాణాలను నిర్మించిన ఆక్రమణదారుల చెరలో ఉండటంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. జిల్లాలోని పట్టణ, పల్లె ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల అధికారులు, రోజువారి కూలీలు, విద్యార్థులు, వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు చెందిన ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.

ఈ క్రమంలో ఆయా రోడ్డు మార్గాల్లోని ప్రధాన కూడళ్ళ వద్ద గంటల తరబడి వేచిఉండే ప్రయాణికులకు ఆదరణకు నోచుకోని బస్ షెల్టర్లు నుంచి కనీసం నిలువ నీడ కూడా లేకుండా పోతుండడంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్ల ప్రక్కన ఉన్న చెట్ల నీడను ఆశ్రయిస్తున్నారు. ప్రధానంగా పలు మండల, మునిసిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లు ఆక్రమణకు గురి కావడం, అదేవిధంగా మనుగడ కోల్పోయి నిరుపయోగంగా ఉన్న కొన్ని బస్సు షెల్టర్లను అడ్డాగా చేసుకొని మందుబాబులు తిష్ట వేస్తుండడంతో, సగటు ప్రయాణికులు మాత్రం మండుటెండలో గంటలు తరబడి రోడ్లపైనే నిలబడాల్సిన దయనీయ పరిస్థితులకు దారితీస్తున్నాయి. దీనికి తోడు జిల్లాలోని పలు ప్రధాన కూడళ్ళలో బస్ షెల్టర్ అవసరం ఉన్నప్పటికీ నిర్మాణాలు చేపట్టిన దాఖలాలు లేకపోవడం, మరికొన్ని ప్రాంతాల్లో ప్రయాణికులకు నీడ కల్పించాలన్న ఉన్నతాశయ లక్ష్యంతో గత 30 ఏళ్ళ క్రితం అప్పటి ప్రభుత్వాలు తక్కువ బడ్జెట్ తో ఏర్పాటు చేసిన చిన్న చిన్న బస్ షెల్టర్లు క్రమేనా అధికారుల పర్యవేక్షణ దృష్టి సన్నగిల్లడంతో మునుగోడు కోల్పోయి శిథిలావస్థలో నేటికీ అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఇదే క్రమంలో పలు పట్టణ ప్రాంతాలతో పాటు మండలాలు, మునిసిపా లిటీల పరిధిల్లో గత 10 ఏళ్ల క్రితం సకల సదుపాయాలతో రూపుదిద్దుకున్న అధునాతన ప్రయాణికుల వసతి గృహాలు, ఏసీ బస్ షెల్టర్లు సైతం ప్రస్తుతం ఆదరణ కొరవడటంతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా బుచ్చిరెడ్డిపాలెం, కావలి, ఆత్మకూరు, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ల తోపాటు మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో సైతం నిరుపయోగంగా ఉన్న పురాతన బస్సు షెల్టర్లను వాహనాలను పార్కింగ్ చేసేందుకు, దుకాణాలను నడుపుకునేందుకు ఉపయోగిస్తుండడంతో ఈప్రాంతాల మీదుగా రాకపోకలు సాగించే వందలాది మంది ప్రయాణికులు మండుటెండలో పడిగాపులు కాయాల్సిన దయనీయ పరిస్థితులు ఎదురవుతున్నాయి. బస్సు షెల్టర్ల సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో మండుటెండలో వేచి ఉంటూ ఎందరో ప్రయాణికులు వడదెబ్బ బారిన పడి సొమ్మసిల్లి పడిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దీనికి పలు ప్రాంతాల్లోని పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం హై స్కూల్స్, కళాశాల సమీపంలో బస్సులు నిలబడే చోటకాకుండా కాస్త అటు.. ఇటుగా ప్రయాణికుల వసతి గృహాలు ఏర్పాటు చేసి ఉండడం.. పర్యవేక్షణతోపాటు నిర్వహణపరమైన చర్యలు లేకపోవడంతో పందులు, కుక్కలు, కోతులు, గేదెలు, ఆవులు ఆవాసంగా ఏర్పరచుకొని వాటి నుంచి విసర్జించే మలమూత్రాలతో కూడిన పారిశుద్ధ్యం తిష్ట వేయడంతో ప్రక్కకు వెళ్లే అవకాశం లేక పోతుండడంతో భరించలేని దుర్గంధపు వాసనలను భరిస్తూనే ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ బస్సుల రాక కోసం వేచి ఉండాల్సిన అసౌకర్య పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. జిల్లాలో బస్ షెల్టర్లు ఉన్నా.. ప్రభుత్వం, పాలకులు, అధికారుల నిరాదరణ వల్ల మునుగడ కోల్పోయి నిరుపయోగంగా మారడంతో అటు ప్రయాణికులు, ఇటు విద్యార్థులకు మండే అగ్నిగోళాన్ని తలపిస్తున్న వేసవి ఉష్ణోగ్రతలతో అవస్థలు భరించక తప్పడం లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చొరవ చూపి జిల్లాలో నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్ల దృష్థితిపై దృష్టి సారించి పూర్తిస్థాయి ఆధునికరణ, పునర్ నిర్మాణ పనులతో ప్రయాణికులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## బస్ షెల్టర్ లను పరిరక్షించుకోవాలి

● సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరయ్య



ప్రయాణికులకు నీడను ఇవ్వడంతోపాటు ఆయా రోడ్డు మార్గాల్లో రాకపోకలు సాగించే బాటసారులకు సైతం ఆశ్రయమిచ్చి సేద తీరుస్తున్న బస్సు షెల్టర్లను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సంబంధిత పంచాయతీ రాజ్‌శాఖ అధికారులతోపాటు ప్రజలం దరిపై ఉంటుంది. ఇప్పటికే జిల్లాలోని అనేకచోట్ల నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్లను ఆధునీ కరించి పూర్తిస్థాయి మనుగడతో వినియోగంలోకి తీసుకొచ్చేదిగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

## బస్ షెల్టర్ల ఆధునికరణపై అధికారులు దృష్టి పెట్టాలి

● బీజేపీ నేత సామర్ల జయసింహా



జిల్లాలో అధికారుల నిర్వహణ వైఫల్యాల వల్ల శిథిలావస్థకు చేరుకున్న బస్ షెల్టర్ల ఆధునికరణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బస్ షెల్టర్లను ఆక్రమించి దుకాణాలు నిర్మించుకున్నారు మరికొన్ని ప్రాంతాల్లో వాహనాలు పెట్టుకునే పార్కింగ్ స్థలాలుగా ఉపయోగిస్తున్నారు. ఇదే విధానాలు కొనసాగితే భవిష్యత్తులో ప్రయాణికుల వసతి గృహాలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు ఎదురవుతాయి.

## లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా జడ్జి జి.శ్రీనివాస్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా పేద ప్రజలకు సంబంధించిన కేసులను వాదించేందుకు డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టులకు అర్హులైన న్యాయవాదుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా జడ్జి జి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ 1 పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకునేవారు న్యాయవాదిగా క్రిమినల్ కేసులు వాదించడంలో 7 సంవత్సరాలు అనుభవం ఉండాలి. అలాగే అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టులు 5 ఉన్నాయి. వీటి కొరకు దరఖాస్తు చేసుకునే న్యాయవాదులు కనీసం మూడు సంవత్సరాలు న్యాయవాదిగా క్రిమినల్ ప్రాక్టీస్ చేస్తున్నవారు అర్హులు. అర్హత గల న్యాయవాదులు తమ విద్యార్హతలు, వయసు ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు అనుభవం సర్టిఫికెట్, వాదించిన కేసులు వివరాలు ఇతర విషయాలతో మార్చి 16లోపల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా లోకదాలత్ కార్యాలయంలో సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. పూరించిన దరఖాస్తులను, 75 రూపాయల స్టాంప్ విలువ గల సెల్ఫ్ అడ్రస్ కవర్‌తో, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, జిల్లా జడ్జ్, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ, న్యాయ సేవ సదన్, జిల్లా కోర్టు కాంపౌండ్ నెల్లూరుకు మార్చి 16 లోపు పోస్ట్ ద్వారా పంపాలని ప్రకటనలో కోరారు.

## మాజీ ఎమ్మెల్సీ వెంకయ్య సేవలు చిరస్మరణీయం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య శాలివాహన సంఘానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఏపీటీఎఫ్ భవన్ నందు వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన సంఘానికి వెంకయ్య చేసిన సేవలను ప్రశంసిస్తూ, వారి యొక్క గొప్ప వ్యక్తిత్వాన్ని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ టీచర్స్ రమణయ్య, రాజేశ్వరరావు, వెంకటరమణయ్య, విష్ణు, చెంచురామయ్య శాలివాహన సోదరులు పాల్గొన్నారు.

## 240 అభివృద్ధి పనుల్లో 187 పనులు పూర్తి

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో 23వ డివిజన్ కళ్యాణ్ నగర్ లో 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న డ్రైన్ పనులను కార్పొరేషన్ అధికారులతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్య, స్థానిక ప్రజల కోరిక మేరకే ఈ డ్రైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 23వ డివిజన్ అభివృద్ధికి 8 కోట్ల 30 లక్షల రూపాయలు నిధులు కేటాయించాంఅని, ఇంకా కూడా చేయవలసిన పనులు ఉన్నాయని, వాటిని కూడా వీలైనంత త్వరలో చేస్తాం అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో కార్పొరేటర్లు దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, మూలే విజయ్ భాస్కర్ రెడ్డి, 23వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల మధు, టిడిపి నాయకులు పామూరు సుధాకర్ రెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, పామూరు మస్తాన్ రెడ్డి, చల్లా సుబ్బన్న, మమతారెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, ఏవి రమణ బ్రదర్స్, కేశవులు, మల్లికార్జున, రమణారెడ్డి, రాజేష్, శివ, మల్లికార్జున, శేషయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కి ఘన స్వాగతం పలుకుదాం : కాకాణి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ నియోజకవర్గం, కనుపర్తి పాడు జిల్లా పరిషత్ పాఠశాలలో, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డితో కలిసి హెలిపాడ్, ఇతర ఏర్పాట్లను మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. 26వ తేదీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి నెల్లూరుకి రానున్న సందర్భంగా హెలిపాడ్ వద్ద, ఏర్పాట్లను సమీక్షించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం జగన్ మోహన్ రెడ్డి నెల్లూరుకు వస్తున్నారని తెలిసి వైఎస్‌ఆర్ సీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి ఫిబ్రవరి 26వ తేదీ గురువారం నెల్లూరు రాక సందర్భంగా, ఘనంగా ఏర్పాట్లు చేశామన్నారు. జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా వైఎస్‌ఆర్ సీపీ శ్రేణులు సమన్వయంతో మెలగాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అంటే ఒక ఎమోషన్, ఆయనను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తారని, నేడు నెల్లూరులో జగన్మోహన్ రెడ్డి రాక సందర్భంగా పండగ వాతావరణం కనిపించనుంది. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి నేడు 26 తేది ఉదయం 10 గంటలకు హెలికాప్టర్‌లో నెల్లూరుకి చేరుకొని వైఎస్‌ఆర్ సీపీ నాయకులతో కలిసి రోడ్డు మార్గాన వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న వివాహ వేడుకలో పాల్గొంటారు. తిరిగి 11.00 గంటలకు తిరుగు ప్రయాణం అవుతారని, జగన్మోహన్ రెడ్డి నెల్లూరు రాక సందర్భంగా వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి, జగన్మోహన్ రెడ్డి పర్యటనకు సంబందించిన అన్నీ అనుమతులు తీసుకున్నామని, పనులన్నీ దాదాపు పూర్తయ్యాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి పర్యటన నాయకులందరం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్నామని, జగన్మోహన్ రెడ్డి పర్యటన ప్రైవేటు కార్యక్రమం మాత్రమే, ఎటువంటి సభలు నిర్వహించం! జగన్మోహన్ రెడ్డిని చూసిన



ఆనందంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సమన్వయం పాటించాలి, ఎటువంటి దుందుడుకు చర్యలకు పాల్పడొద్దు అని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా పోలీసు వారు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి వచ్చిన సమయంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు క్రమశిక్షణతో మెలగాలని కోరుకుంటున్నామని, మన నాయకుడు జగన్ మోహన్ రెడ్డికి అందరం కలిసి ఘనంగా అపురూప స్వాగతం పలుకుదామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ అంశంపై కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి

## ఎంపీ వేమిరెడ్డికి ఏపీటీఎఫ్ నెల్లూరు సభ్యుల వినతి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : దేశంలో వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) పరీక్ష తప్పనిసరిగా పాస్ అవ్వాలన్న అంశంపై కేంద్రం దృష్టికి తీసుకువెళ్లేలా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) నెల్లూరు సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు నగరంలోని విపిఆర్ నివాసంలో ఎంపీని కలిసి వినతిపత్రం అందజేశారు. రెండు సంవత్సరాలలోపు టెట్‌లో ఉత్తీర్ణులు కానిచో ఉపాధ్యాయుడు ఉద్యోగ అర్హత కోల్పోతారని, విద్యాహక్కు చట్టాన్ని ఆధారం చేసుకొని ఇటీవల సుప్రీంకోర్టు ఒక తీర్పును ఇచ్చిందన్నారు. ఈ తీర్పు వలన 30, 40 సంవత్సరాల అనుభవం ఉన్న ఉపాధ్యాయుల సైతం టెట్ పరీక్ష రాయాల్సి వస్తోందన్నారు. దీంతో వారి ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళనకు గురవుతుందన్నారు. అందువలన డీఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయులను ఆజు నుంచి మినహాయించేలా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తరఫున విన్నవించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దశరథరాములు, ఉదయ భాస్కర్, జనార్ధనరావు, కొండారెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తాళ్ల వెంకయ్య సంస్కరణ సభ




బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : మండలంలోని పెనుపల్లి గ్రామ సిపిఎం పార్టీ వ్యవస్థాపకులు తాళ్ల వెంకయ్య సంస్మరణ సభ స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు జే వెంకమ రాజు లు పాల్గొని వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ పెనుబల్లి గ్రామంలో జన్మించిన వెంకయ్య హైస్కూల్ విద్యను పూర్తి చేసి కల్లుగీత వృత్తిని కొనసాగించారన్నారు. సాధారణ పార్టీ సానుభూతిపరుడుగా ప్రారంభమైన ఆయన ప్రయాణం పెనుబల్లి గ్రామ పార్టీ కార్యదర్శిగా వ్యవహరిస్తూ పరిసర ప్రాంతాల ఉద్యమాలలో పాల్గొనేవారన్నారు. చివరి వరకు సిపిఎం పార్టీలోనే కొనసాగుతూ మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య కుటుంబ సభ్యులు, మండల సిఐటియు కార్యదర్శి సిహెచ్ మల్లికార్జున, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, రైతు సంఘం మండల కార్యదర్శి పుత్తేటి మల్లికార్జున, దామరమడుగు శాఖ కార్యదర్శి జి సురేష్, సిపిఎం నాయకులు, సిఐటియు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాధాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు ఎస్ఐ జిలాని కోరారు. ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రమాదాలపై బుధవారం జిలాని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ఆత్మకూర్ ఎస్ఐ జిలాని వినూత్న తరహాలో అవగాహన నిర్వహిస్తున్నారు.. హెల్మెట్ ధారణ పై యువతకు అవగాహన కల్పిస్తూనే మహిళలకు కూడా వారి పిల్లలు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించేలా సూచనలు చేయాలంటూ మహిళలకు కూడా తెలిపారు.. ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## నువ్వూరుపాడు బిసి కాలనీలో బోరు ఏర్పాటు



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మండలం నువ్వూరుపాడులో ని బి సి కాలానీలో బుధవారం ఒక త్రాగునీటి బోర్ ను ఏర్పాటు చేశారు. అక్కడి ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడుతుండగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో మండల పరిషత్ నిధులతో బోర్ ఏర్పాటు చేశారు. బోర్ వేసే కార్యక్రమం లో తెలుగుదేశం మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవరపాటి శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు ఎం. శ్రీనివాసులు రెడ్డి, బి. వెంకటరమణయ్య, బీసీ కాలనీ వాసులు పాల్గొన్నారు. త్వరలో పంప్ బిగించునున్నామని, బీసీ కాలనీ ప్రజల త్రాగు నీటి ఇబ్బంది తొలిగిపోనుందని వారు పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి, ఎం పి పి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీలకు చెత్త సేకరణ బండ్ల పంపిణీ



కలిగిరి, మేజర్‌న్యూస్ : కలిగిరి మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు చెత్త సేకరణ బండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం మరియు సమర్థవంతమైన పారిశుధ్య నిర్వహణ కోసం ఈ బండ్లు డస్ట్ బిన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణానికి పంచాయతీల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇంటింటి చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించేందుకు ఈ బండ్లు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, కన్వీనర్ పూసాల వెంగపనాయుడు, సొసైటీ చైర్మన్ కదిరి రంగారావు, మొక్క హజరత్, సతీష్, పంచాయతీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కేరింతల నడుమ..

# డాక్టర్ కిషోర్ రత్నం వార్షికోత్సవం





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని డాక్టర్ కిషోర్స్ రత్నం థింక్ నెక్స్ట్ ఒలింపియాడ్ స్కూల్ వార్షికోత్సవం స్థానిక కస్తూరిబా కళాక్షేత్రం బుధవారం చిన్నారుల ఆటపాటల నడుమ ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవాన్ని డైరెక్టర్ డాక్టర్ కృష్ణ కిషోర్, వాసంతి కిషోర్‌లు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలు కే పరిమితం కాకుండా సామాజిక స్పృహ అలవారుచుకోవాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా మానసిక ఉల్లాసాన్ని విద్యార్థులు పోం దాలన్నారు. వ్యక్తి వికాసం పెంపొందించుకొని దాని ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. క్రమశిక్షణతో విద్యారంగాల్లో నైపుణ్యాన్ని అందిపుచుకోవాలన్నారు. నైతిక విలువలను పెంపొందించుకొని అన్నీ రంగాల్లో రానించలని కోరారు. సమాజీకస్పహను విద్యార్థులు అలవరుచుకోవడం ప్రస్తుతం ఎంతో అవసరమన్నారు. అంతే కాకుండా విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొండించుకోవడం అవసరమన్నారు. చదువు పట్ల, భవిష్యత్తు పట్ల ఆత్మ విశ్వాసం ఎంతో అవసరమన్నారు. ఈ వార్షికోత్సావంలో పై క్లాసు నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొని విద్యార్థులు ను ప్రోత్సాహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను డైరెక్టర్‌లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రామూర్తి నాయుడు, సీనియర్ మేనేజర్ రాజేష్ బాబు, అజయ్ కుమార్, ఏవో తుహిన, సునీల్ కుమార్, ఖాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్టోన్ హౌస్ పేట్, అరుణాచలం వీధి నందుగల నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అభ్యాసానికి స్వయంగా నాయకత్వం వహిస్తూ, సబ్జెక్ట్ వారీగా రెండవ సెమిస్టర్‌లో నేర్చుకున్న పాఠ్యాంశాలను పోస్టర్ ప్రెజెంటేషన్లు, చార్ట్‌లు, ప్రాజెక్ట్ వర్క్ ద్వారా తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలు తమ లెర్నింగ్ ప్రోగ్రెస్, బలాలు, మెరుగుపరచుకో వాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు.విద్యార్థుల ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యం, కాన్సెప్ట్ క్లారిటీ తల్లిదండ్రులను ఆకట్టుకుంది. తమ పిల్లల అభివృద్ధిని ప్రత్యక్షంగా గమనించిన పేరెంట్స్ పాఠశాల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెంచల ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, ఏవో ప్రభాకర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీ మాట్లాడుతూ.. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి సూచనల మేరకు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, స్వీయ మూల్యాంకనం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు.

## రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు 26 నుండి 08 వర కు జరగనున్నాయి. ఈ సందర్భంగా బుధవారం దేవస్థానంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారు లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ అనుషా, వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఈఓ అళ్ళ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవ స్థానం వారు క్యూలైన్లు, విద్యుత్ అలంకరణ, నీటి సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, నగరపాలక సంస్థ రహదారుల మరమ్మతులు, ఆక్రమణల తొలగింపు, వీధి దీపాలు, తాగునీటి ట్యాంకర్ల ఏర్పాటు చేయగా, పోలీసు శాఖ బందో బస్తు, మహిళా కానిస్టేబుళ్ల నియామకం, ట్రాఫిక్ మళ్లింపు, ఎన్డీఆర్ఎఫ్‌తో సమన్వయం చూసుకుం టారు. విద్యుత్ శాఖ అంతరాయం లేని విద్యుత్ సరఫరా, రథోత్సవ మార్గంలో అడ్డుగా ఉన్న తీగల తొలగింపు చూస్తారు. ఆరోగ్య శాఖ మార్చి 3 నుండి 6 వరకు ప్రత్యేక మెడికల్ క్యాంప్ అంబులెన్స్ ఏర్పాటు. అగ్నిమాపక, ఆర్ అండ్ బీ గజ ఈతగాళ్ల ఏర్పాటు, రథం తెప్పకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయగా తెలుగు గంగ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఫిబ్రవరి 26 నుండి మార్చి 8వరకు నెల్లూరు బ్యారేజిపై లైట్ల ఏర్పాటు చేస్తారని తెలిపారు.

## నేటి నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలో నేటి నుండి జనసేన పార్టీ ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, సభ్యత్వం లేదా రెన్యువల్ కొరకు 9440450582 నెంబర్‌ను సంప్రదించవచ్చని ఉదయగిరి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు భోగినని కాశీ రత్తయ్య గాంధీ తెలిపారు. ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నెంబర్, సభ్యత్వ రుసుము 400 రూపాయలతో సభ్యత్వం పొందవచ్చని తెలిపారు. ఉద్యమి సభ్యత్వం ద్వారా ఐదు లక్షల ప్రమాద బీమాతోపాటు పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం, పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో ప్రాధాన్యత తదితర ప్రయోజనాలు ఉంటాయని, అదేవిధంగా పార్టీ కమిటీలో బాధ్యతలు అప్పగించేందుకు ఉద్యమి సభ్యత్వం తప్పనిసరి అని పేర్కొన్నారు.

# లైంగిక వేధింపులు చట్టం 2013 ను పటిష్టంగా అమలు చేయాలి






**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పని చేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు (నిరోధం, నిషేదం, పరిహారం) పోష్ 2013 చట్టంను పటిష్టంగా అమలుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. బుధవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయములోని తిక్కన ప్రాంగణంలో పని చేసే ప్రదేశాలలో మహిళల్లపై లైంగిక వేధింపులు (నిరోధం, నిషేదం, పరిహారం) చట్టం 2013 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన, అవగాహన కార్యక్రమ అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పని చేసే ప్రదేశాలలో మహిళల్లపై లైంగిక వేధింపులు (నిరోధం, నిషేదం, పరిహారం) చట్టం 2013 క్షేత్ర స్థాయిలో అమలు పరచుటకు 10 మంది పైన పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఉన్న చోట ఐసీసీ (ఇంటర్నల్ కంప్లయింట్ కామిట్) ఏర్పాటు చేయాలన్నారు. సదరు కమిటీ మెంబర్లకు యాక్ట్ అమలుపై సరియైన అవగాహన లేదని వారికి మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సుమారు 256 కమిటీలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. ఐసీసీ కమిటీలు కేవలం కాగితాల మీద కాకుండా చట్టం పటిష్ట అమలుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కమిటీలలోని సభ్యులకు పరిస్థితులను ఆకళింపు చేసుకొని దానిని పరిష్కరించే విధంగా సరైన అవగాహన లేదని అభిప్రాయ పడ్డారు. చట్టాన్ని పూర్తి స్థాయిలో అర్ధం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరు పని చేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు (నిరోధం, నిషేదం, పరిహారం) చట్టం 2013 గురించి తెలియవలసిన అవసరం ఉందన్నారు. చట్టం ఏర్పడి 13సంవత్సరాలు అయినప్పటికీ అమలులో ఇంకా పూర్తి స్థాయిలో లేదని అన్నారు. మహిళలు సోషల్ స్టిగ్మా నుంచి బయటపడవలసిన అవసరం ఉందన్నారు. చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం షి-బాక్స్‌ను ప్రవేశ పెట్టిందన్నారు. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళల పట్ల దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించడం శోచనీయమని, మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలని తెలిపారు. హుందాగా ప్రవర్తించి మహిళల కు మరింత స్వేచ్ఛ కల్పించినట్ల యితే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయని అభిప్రా య పడ్డారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి అనుషా, మహిళా కమీషన్ సలహా దారు సూయజ్, డ్వామా పిడి గంగా భావాని, జిల్లా అధికారులు, యూనివర్సిటీ, ప్రయివేటు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.